ChimataMusic.com
Patha Patala Parnasala

# ఓ.. బంగరు రంగుల చిలకా.. పలకవే

**చిత్రం: తోట రాముడు (1975)**

**పాడినవారు: బాలు, సుశీల**

**సంగీతం: సత్యం**

**గీత రచయిత: రాజశ్రీ**

---

పల్లవి:

ఓ.. బంగరు రంగుల చిలకా.. పలకవే

ఓ.. అల్లరి చూపుల రాజా.. ఏమనీ

నామీద ప్రేమే ఉందనీ.. నాపైన అలకే లేదనీ

ఓ.. అల్లరి చూపుల రాజా.. పలకవా

ఓ.. బంగరు రంగుల చిలకా.. ఏమనీ

నామీద ప్రేమే ఉందనీ.. నాపైన అలకే లేదనీ

ChimataMusic.com
Patha Patala Parnasala

ఓ ఓ ఒహోహో ఓ ఓ..

ఆ ఆ .. ఆ ఆ

చరణం 1:

పంజరాన్ని దాటుకుని.. బంధనాలు తెంచుకుని..

నీకోసం వచ్చా ఆశతో

మేడలోని చిలకమ్మా.. మిద్దెలోని బుల్లెమ్మా..

నిరుపేదను వలచావెందుకే

నీ చేరువలో.. నీ చేతులలో.. పులకించేటందుకే

ఓ.. బంగరు రంగుల చిలకా.. పలకవే

ఓ.. అల్లరి చూపుల రాజా.. ఏమనీ

నామీద ప్రేమే ఉందనీ.. నాపైన అలకే లేదనీ

<u>చరణం 2:</u>

సన్నజాజి తీగుంది.. తీగమీద పువ్వుంది..

పువ్వులోని నవ్వే నాదిలే

కొంటె తుమ్మెదొచ్చింది.. జుంటి తేనె కోరింది..

అందించే భాగ్యం నాదిలే

ఈ కొండల్లో.. ఈ కోనల్లో.. మనకెదురే లేదులే

ఓ.. అల్లరి చూపుల రాజా.. పలకవా

ఓ.. బంగరు రంగుల చిలకా.. ఏమనీ

నామీద ప్రేమే ఉందనీ..

నాపైన అలకే లేదనీ

ChimataMusic.com
Patha Patala Parnasala